17న కలబురగిలో కేబినెట్ సమావేశం

బెంగళూరు, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఈనెల 17న కలబురగిలో కేబినెట్ సమావేశం జరగనుందని ఆ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ప్రియాంక ఖర్గే తెలిపారు. శుక్రవారం ఆయన బెంగళూరులో మీడియాతో మాట్లాడుతూ కలబురగి జిల్లా ప్రాంతీయ కమిషనర్ కార్యాలయంలో కేబినెట్ భేటీ జరగనుందన్నా రు. సాధారణంగా ప్రతి గురువారం బెంగళూరులో కేబినెట్ భేటీ ఉంటుందన్నా రు. కల్యాణ కర్ణాటక ప్రాంత సమస్యలపై చర్చించేందుకు ప్రత్యేకంగా ఓ కేబినెట్ భేటీ జరపాలని కోరిన మేరకు సీఎం సిద్దరామయ్య అంగీకరించారన్నారు. కల్యాణ కర్ణాటక జిల్లాలోని పలు అంశాలపై చర్చ జరగనుందన్నారు.



కార్పొరేషన్ల విలీనానికి కసరత్తు

- పాలనాపరమైన భారం తగ్గించేందుకే...
- జయంతులు, వర్ధంతులకే పరిమితమైన బోర్డులు
- ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారిన లబ్ధిదారుల ఎంపిక

బెంగళూరు, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కులాలు, ఉపకులాల పేరిట దశాబ్దాల కాలంగా ఏర్పాటు చేసిన బోర్డులు, కార్పొరేషన్లను విలీనం చేయాలని ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. బోర్డులు, కార్పొరేషన్లు సంబంధిత కులాలకు చెందినవారిని వివిధ పథకాలకు లబ్ధిదారులుగా ఎంపిక చేయడంలోనూ నిర్లక్ష్యం చేస్తున్నాయి. కేవలం పాలనాపరమైన వ్యవహారాలకే సరిపోతున్నాయి. గ్రాంట్లు ఖర్చు కాకుండా మిగిలిపోతున్నాయి. కార్పొరేషన్ల ద్వారా సంబంధిత కులాలకు ఎలాంటి లబ్ధి చేకూరడం లేదనే విమర్శలు ఉన్నాయి. దీనికంటే కార్పొరేషన్లను విలీనం చేయడం ద్వారా పాలనాపరమైన భారాన్ని తగ్గించవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది. కులాలకు కార్పొరేషన్లలో నియోజకవర్గానికి ఇద్దరు ముగ్గురిని మాత్రమే ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఆ దిశగా ఎమ్మెల్యేలు ఇద్దరు ముగ్గురి పేర్లను సూచించడానికి ఒత్తిడికి గురవుతున్నారు. మేనేజింగ్ డైరెక్టర్లు, సిబ్బంది, కార్యాలయ నిర్వహణకు మాత్రమే సంబంధిత కార్పొరేషన్లు ఖర్చు చేస్తున్నాయి. సదరు కులాలకు సంబంధించిన ప్రముఖుల జయంతి, వర్ధంతులను ఆచరిస్తున్నాయి. 23కు పైగా కార్పొరేషన్‌లు నిర్దిష్టమైన కులాలకు చెందిన అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయకపోగా ప్రజలసొమ్ము బ్యాంకు ఖాతాలకే పరిమితం చేస్తున్నాయి. ఆర్థికశాఖ అభ్యంతరాల నేపథ్యంలో ప్రభుత్వం పలు కార్పొరేషన్లను విలీనం చేయాలని భావిస్తోంది.



వీటిలో ఒక్కలిగ, వీరశైవ, మరాఠా, ఉప్పార, నిజశరణ అంబిగర చౌడయ్య, ఆర్యవైశ్యతో కలిపి 23కుపైగా కార్పొరేషన్లు ఉన్నాయి. బీసీ కార్పొరేషన్ పరిధిలో 12 కార్పొరేషన్లను దేవరాజ్ అరసు విభాగంలో, సాంఘిక సంక్షేమశాఖ పరిధిలోని 8 కార్పొరేషన్లను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని, ఎస్టీ కార్పొరేషన్‌కు కేంద్రీకృత వ్యవస్థకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ సౌలభ్యాలు పొందడం, రుణాలు వాపసు చెల్లించే విషయంలో మెరుగ్గా ఉన్న ఆర్యవైశ్య అభివృద్ధి మండలి, బ్రాహ్మణ అభివృద్ధి కార్పొరేషన్లను రెవెన్యూశాఖ పరిధిలోనే కొనసాగించాలని భావిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా ఇంకా కార్పొరేషన్లుగా ఏర్పాటు కాని కింజార అభివృద్ధి మండలి, కాడు గొల్ల అభివృద్ధి మండలితోపాటు పలు కులసంఘాలు ఉన్నాయి. మరి కొన్ని కార్పొరేషన్‌లు కమిటీలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను విరమించుకునేందుకు సిద్ధమైనట్టు ఆర్థికశాఖ ద్వారా తెలుస్తోంది. ఒక్కలిగ, వీరశైవ, మరాఠా, విశ్వకర్మ, ఉప్పార, నిజశరణ, అంబిగెర చౌడయ్యతోపాటు పలు అభివృద్ధి కార్పొరేషన్లు ఏడాది కాలంగా గ్రాంట్లను ఖర్చు చేయలేదు. లబ్ధిదారులను ఎంపికనూ పట్టించుకోలేదు. లబ్ధిదారుల కమిటీ అధ్యక్షులుగా స్థానిక ఎమ్మెల్యేలు అర్హులను ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఇందులో కొంతమందికి మాత్రమే లబ్ధి చేకూరుతుంది. ఒకరిద్దరికి ఆర్థిక చేదోడు కల్పిస్తే వందలాదిమంది నుంచి వ్యతిరేకత వస్తుందని నెలల తరబడి ఎమ్మెల్యేలు కులసంఘాల కమిటీల సమావేశాలు నిర్వహించడంలేదు. ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గంలో కార్పొరేషన్‌ల ఏర్పాటైన కులాలకు చెందినవారు వేలాదిమంది ఉంటారు. కనీసం ఏటా వందమందికి అర్హులను చేస్తే ఎంతోకొంత ప్రయోజనం కలుగుతుందని వారు అంటున్నారు. వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్‌లో నిధుల బదిలీ వివాదం వెలుగులోకి వచ్చిన తర్వాత పలు కార్పొరేషన్ల గ్రాంట్ల పరిస్థితిని ఆర్థికశాఖ పరిశీలించింది. వీటిలో ఎక్కువ కార్పొరేషన్లలో ఖర్చు చేయకుండా బ్యాంకులకే పరిమితంగా ఉన్న విషయాన్ని గుర్తించింది. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. రాష్ట్రంలో అత్యధిక జనాభా కల్గిన ఒక్కలిగ, వీరశైవ అభివృద్ధి కార్పొరేషన్లలో లబ్ధిదారులను ఎంపిక చేయలేకపోతున్నారు. లబ్ధిదారుల ఎంపికతోపాటు అన్ని కార్యకలాపాలను బీసీ, సాంఘిక సంక్షేమ అధికారులే పర్యవేక్షిస్తున్నారు. ప్రతి కులానికి ప్రత్యేక కార్పొరేషన్, దానికో ఎండీ, సిబ్బంది ఎందుకనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శాఖలను విలీనం చేస్తే నిర్వహణాభారం తగ్గుతుందని ప్ర భుత్వం నిర్ణయించింది. త్వరలోనే జయంతులు, వర్ధంతులకే పరిమితంగా సాగుతున్న పలు కార్పొరేషన్లు విలీనం కానున్నాయి.



తాగునీటి సమస్య పరిష్కరిస్తాం

- మూడేళ్లలో ఏడు జిల్లాలకు శాశ్వతనీరు
- ముఖ్యమంత్రి సిద్దరామయ్య
- ఎత్తిపోతల ప్రాజెక్టు తొలివిడత జాతికి అంకితం



పంప్‌హౌస్‌ను లాంఛనంగా ప్రారంభిస్తున్న సీఎం, చిత్రంలో డీసీఎం డీకే శివకుమార్ తదితరులు



ఎత్తిపోతల ప్రాజెక్టుకు వాయనం సమర్పిస్తున్న సీఎం, డీసీఎం

బెంగళూరు, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): బయలుసీమలోని ఏడు జిల్లాలకు మూడేళ్లలో శాశ్వత తాగునీటిని అందిస్తామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య హామీ ఇచ్చారు. నేత్రావతి నదికి అనుబంధమైన కాలువల నుంచి హాసన్ జిల్లా సకలేశపుర తాలూకా బైకరదొడ్డనగర పంప్‌హౌస్ ద్వారా ఎత్తిపోతల ప్రాజెక్టు తొలి విడతను శుక్రవారం జాతికి అంకితం చేశారు. ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేంద్ర మాజీ మంత్రి వీరప్పమొయిలీ, హోంశాఖ మంత్రి పరమేశ్వర్, భారీ పరిశ్రమలశాఖ మంత్రి ఎంబీ పాటిల్, హాసన్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి రాజణ్ణతోపాటు కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు భాగస్వామ్యులయ్యారు. ఈ సందర్భంగా సీఎం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎత్తిపోతల రెండో విడత పనులు 2027 నాటికి పూర్తి చేస్తామన్నారు. చిక్కమగళూరు, హాసన్, తుమకూరు, బెంగళూరు గ్రామీణ, రామనగర, చిక్కబళ్లాపుర, కోలారు జిల్లాల్లో చెరువులకు నీరు మళ్లించడం ద్వారా శాశ్వతంగా తాగునీటిని, సాగునీటిని అందిస్తామన్నారు. తాము చేస్తున్న అభివృద్ధి పనులు స్పష్టంగా కనిపిస్తున్నా, గ్యారెంటీ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నా మీ కళ్లెదుట వాస్తవాలను అబద్ధమని నిరూపించే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. తాను సీఎంగా ఎత్తిపోతల పథకానికి భూమిపూజ చేశానని, రెండో విడత పనులను తానే పూర్తి చేస్తానని చెప్పారు. డీసీఎం డీకే శివకుమార్ ఉదయం ఎత్తిపోతల పథకం ప్రారంభించే ముందు హోమాలలో పాల్గొన్నారు. అనంతరం సభలో మాట్లాడుతూ బయలుసీమ జిల్లాలకు తాగునీటి సమస్య దశాబ్దాలకాలంగా తీరలేదన్నారు. మరో మూడేళ్లలో ఏడు జిల్లాలకు శాశ్వత తాగునీరు అందిస్తామన్నారు. 14.056 టీఎంసీలు తాగునీటికి, 9.953 టీఎంసీలు 527 చెరువులకు మళ్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఏడు జిల్లాల్లో 29 తాలూకాల పరిధిలో 6,657 గ్రామాలు, 38 పట్టణ ప్రదేశాలతో కలిపి 75 లక్షల మందికి తాగునీరు సాధ్యం కానుందన్నారు. రూ.23,251.66 కోట్లతో ప్రాజెక్టు అంచనా ఖర్చు కాగా తొలి విడత పనులు పూర్తయ్యేనాటికి రూ.16,076.71 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. ప్రాజెక్టు పూర్తయితే 24.01 టీఎంసీల నీరు సద్వినియోగం అవుతుందన్నారు. కాగా, ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రారంభించే ప్రదేశంలో ముఖ్యమంత్రి వాయనం సమర్పించేందుకు ఏర్పాటు చేసిన తాత్కాలిక మండపం కూలిపోయింది. ప్రారంభానికి ముందే మండపం కూలిపోవడంతో అదే ప్రదేశంలో పునరుద్ధరించారు. కార్యక్రమంలో మంత్రులు బోసరాజు, బైరతి సురేశ్, ఢిల్లీ అధికార ప్రతినిధి టీబీ జయచంద్ర, ప్రకాశ్ హుక్కేరి, ఎమ్మెల్యేలు మంజునాథ్, శరత్ బచ్చేగౌడ, శివలింగేగౌడ, బాలకృష్ణ, ప్రదీప్ ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

ఏడుగురు పాత్రికేయులకు గాయాలు

ఎత్తిపోతల పథకం ప్రారంభానికి సమాచారశాఖ వాహనంలో వెళ్తున్న ఏడుగురు పాత్రికేయులు గాయపడ్డారు. వాహనం సకలేశపుర తాలూకా బాళుపేట వద్ద బ్రేక్ ఫెయిలై ఆగి ఉన్న లారీని ఢీ కొట్టింది. పాత్రికేయులు గాయపడ్డారు.

పాఠశాల బస్సుల కండిషన్‌పై నివేదిక

- ఆర్టీసీ బస్సులనూ తనిఖీ చేయండి
- మంత్రి డాక్టర్ శరణ ప్రకాశ్ పాటిల్ ఆదేశం
- గాయపడిన విద్యార్థులకు పరామర్శ
- మృతుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ

రాయచూరు, సెప్టెంబరు 6: జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సుల కండిషన్‌పై సంబంధిత అధికారులు తక్షణం నివేదిక ఇవ్వాలని రాష్ట్ర వైద్యవిద్యాశాఖ మంత్రి, రాయచూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్ శరణ ప్రకాశ్ పాటిల్ ఆదేశించారు. జిల్లాలోని మాన్వి తాలూకా కపగల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన విద్యార్థులను జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో శుక్రవారం పరామర్శించారు. మృతుల కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం అందజేశామని, క్షతగాత్రులైన వారికి రూ.3 లక్షల పరిహారం అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. అదే సమయంలో పాఠశాల బస్సుల కండిషన్ గురించి వెంటనే తగిన నివేదిక ఇవ్వాలని జిల్లా రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సులను తనిఖీ చేసి వాటి కండిషన్‌పై కూడా నివేదిక ఇవ్వాల్సిందిగా ఇప్పటికే సంబంధిత అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో రోడ్ల దుస్థితి గురించి మాట్లాడుతూ సింధనూరు నుంచి రాయచూరు వరకు నాల్గు లేన్ల రోడ్డు అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.1600 కోట్లతో టెండర్లను ఖరారు చేసినట్లు తెలిపారు. రాయచూరు-మాన్వి ప్రధాన రహదారి కపగల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాతపడిన ఇద్దరు విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి శరణ ప్రకాశ్ పాటిల్ తెలిపారు. మృతుల కుటుంబాలకు శుక్రవారం మంత్రి స్వయంగా రూ.5 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి అధైర్య పడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందేలా ఇప్పటికే సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు విద్యార్థుల కుటుంబాలకు రాయచూరు ఎంపీ జి. కుమార్‌నాయక్ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలను ఫోన్ ద్వారా పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో మృత్యువాతపడిన ఇద్దరు విద్యార్థుల కుటుంబాలను మాన్వి ఎమ్మెల్యే హంపయ్య నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రవి భోసరాజు శుక్రవారం పరామర్శించారు. కుర్ది గ్రామానికి వెళ్లిన నాయకులిద్దరు మృతి చెందిన రెండు కుటుంబాలకు తలా రూ.1 లక్ష చొప్పున పరిహారం అందజేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన చికిత్సనందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయ దినోత్సవం నాడు విద్యార్థులు దుర్మరణం పాలు కావడం తీవ్ర విషాదాన్ని మిగిలించిందని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



మృతుల కుటుంబాలను పరామర్శించి పరిహారం అందజేస్తున్న మంత్రి శరణప్రకాశ్ పాటిల్



ప్యాలెస్‌కు చేరుకున్న గజరాజులు

రాచనగరికి చేరిన గజరాజులు

బెంగళూరు, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): మైసూరు దసరా ఉత్సవాల్లో పాల్గొనే రెండో గజరాజుల బృందం ప్యాలెస్‌కు చేరుకుంది. తొలి విడతలో వచ్చిన గజరాజుల రిహార్సల్స్ సాగుతున్నాయి. తాజాగా మత్తిగోడు శిబిరం నుంచి మహేంద్ర, దుబారె నుంచి ప్రశాంత, సుగ్రీవ, రాంపుర నుంచి లక్ష్మీ, హిరణ్య గజరాజులు రాగా ప్యాలెస్‌లో సాదరంగా స్వాగతించారు. ఇప్పటికే అంబారీ మోసే అభిమన్యు నేతృత్వంలో భీమ, ధనంజయ, గోపి, వరలక్ష్మి, లక్ష్మి, కంజన్, రోహిత్, ఏకలవ్య ఏనుగులు ప్యాలెస్‌లో గడుపుతున్నాయి. నగరంలో గజరాజుల రిహార్సల్స్ ఆకట్టుకుంటోంది. ఇసుక బస్తాల రిహార్సల్స్ జోరందుకున్నాయి. మొత్తం 14 ఏనుగులు శనివారం నుంచి రిహార్సల్ కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.





మార్కెట్లలో చవితి సందడి

బెంగళూరు, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి పండుగ నేపథ్యంలో నగరంలోని ప్రముఖ మార్కెట్లలో శుక్రవారం సందడి నెలకొంది. వినాయకుడు, గౌరిదేవిమూర్తుల విక్రయాలు సాగాయి. పూజా సామగ్రికి అవసరమైన పూలు, అరటిపిలకలు ఇతరత్రా ధరలు పెరిగాయి. పలు సంఘాలు వినాయకులను కొలువుదీర్చేందుకు సిద్ధం కావడంతో భారీ విగ్రహాలను టెంపో ఇతర వాహనాలలో తరలించడం కనిపించింది. గతంతో పోలిస్తే ఈసారి మట్టి వినాయకుల తయారీ, అమ్మకాలు పెరిగాయని మార్కెట్ వర్గాల ద్వారా తెలుస్తోంది. పలు స్వచ్ఛంద సంస్థలు కూడా కొన్ని చోట్ల మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశాయి.








గణపతి విగ్రహాలతో నగర ప్రజలు



నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కామ్...

వినాయక చవితి



ఏటా భాద్రపద మాసం శుక్లపక్ష చతుర్థిన వినాయకచవితి ఆచరిస్తారు. భారతీయ అతిముఖ్యమైన పండుగలలో ఒకటి. స్వాతంత్య్ర సమరయోధుడు లోకమాన్య తిలక్ బ్రిటిష్‌వారిపై స్వాతంత్య్ర ఉద్యమానికి మద్దతుగా ప్రజలను చైతన్య పరచడానికి ఏ చిన్న అవకాశాన్ని వదులుకోలేదు. గణపతి ఉత్సవాలు, శివాజి ఉత్సవాలను ఆయనే ప్రారంభించారు. ఇలా సాముూహికంగా నిర్వహించేందుకు ఆయనే ఆద్యులయ్యారు.

జరుక్ శాస్త్రి (జయంతి)



'జరుక్ శాస్త్రి'గా పేరొందిన జల సూత్రం రుక్మిణీనాథ శాస్త్రి 1914 సెప్టెంబరు 7న కృష్ణా జిల్లా బందరులో జన్మించారు. తెలుగు సాహిత్యంలో పేరడీలకు జరుక్ శాస్త్రిని ఆద్యుడిగా భావిస్తారు. ఆంధ్రపత్రిక, వాణి పత్రికల్లో సంపాదకవర్గ సభ్యులుగా పని చేశారు. ఆయన రచనల్లో కొన్ని 'జరుక్‌శాస్త్రి పేరడీలు', కొన్ని కథలు 'శరత్ పూర్ణిమ' పేరిట నవోదయ పబ్లిషర్స్ సంకలనాలుగా వెలువరించారు. మద్రాస్, విజయవాడ ఆకాశవాణి కేంద్రాలలో స్క్రిప్ట్ రైటర్‌గా పని చేశారు. 1968 జూలై 20న కన్నుమూశారు.

భానుమతి (జయంతి)



దక్షిణాది ప్రముఖ నటి భానుమతి రామకృష్ణ 1924 సెప్టెంబరు 7న ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రాంతం దొడ్డవరం గ్రామంలో జన్మించారు. దర్శకురాలిగా, సంగీత దర్శకురాలిగాను, గాయనిగా, నిర్మాతగా, గేయ రచయితగా బహుముఖ ప్రజ్ఞాశాలి. 50ఏళ్లకు పైబడి సినీరంగంలో కొనసాగినా వందకు పైగా తెలుగు, తమిళ భాషలలో ఆణిముత్యాల వంటి సినిమాలు ఉన్నాయి. దర్శక నిర్మాత రామకృష్ణారావును వివాహ మాడింది. 1966లో 'పద్మశ్రీ' పురస్కారంతో దక్షిణాదిన తొలి మహిళగా నిలిచారు. కళాప్రపూర్ణ, కళైమామణి, గౌరవ డాక్టరేట్, ఇతర జాతీయ, రాష్ట్ర పురస్కారాలు అందుకున్నారు. తెలుగు సినీరంగంలో తొలి మహిళా సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందారు. 30వ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో 'ఉమెన్ ఇన్ సినిమా' గౌరవాన్ని అందుకున్నారు. 2005 డిసెంబరు 24న కన్నుమూశారు.

ఉషశ్రీ (వర్ధంతి)



'ఉషశ్రీ'గా పేరొందిన వక్త అసలు పేరు పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు. 1928 మార్చి 16న పశ్చిమ గోదావరి జిల్లా కాకరపర్రు అగ్రహారలో జన్మించారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో ఆయన నిర్వహించిన 'ధర్మ సందేహాలు' కార్యక్రమం ఎంతో పేరొందింది. రామాయణ, మహాభారతాలను వారం వారం ఆకాశవాణి నుంచి ప్రవచనం చేసేవారు. ఈ విధంగా రేడియో వ్యాఖ్యాతగా, సాహిత్య రచయితగా పేరొందారు. 1979లో టీటీడీ ఈఓగా పీవీఆర్‌కే ఉన్నప్పుడు ఆయనచే భాగవతం రాయించి పాతికవేల కాపీలు ముద్రించి భక్తులకు తక్కువధరకు అందించారు. 1990 సెప్టెంబరు 7న కన్నుమూశారు.

మమ్ముట్టి (పుట్టినరోజు)



'పద్మశ్రీ' పురస్కార గ్రహీత మమ్ముట్టి 1951 సెప్టెంబరు 7న కేరళ రాష్ట్రం అలప్పుజా జిల్లా చండిరూర్ గ్రామంలో జన్మించారు. అసలు పేరు మొహమ్మద్ కుట్టి పనపరంబిల్ ఇస్మాయిల్. మళయాళంతోపాటు నాలుగు దశాబ్దాలలో తమిళ, తెలుగు, కన్నడ, హిందీ, ఇంగ్లీషు భాషల సినిమాల్లో నటించారు. 7 కేరళ రాష్ట్ర ఫిల్మ్‌ఫేర్, 5 ఏసియానెట్ ఫిల్మ్ అవార్డ్స్, ఉత్తమనటుడితోపాటు గౌరవ డాక్టరేట్‌లు అందుకున్నారు. కొన్ని సినిమాలకు నిర్మాతగా కూడా వ్యవహరించారు. 2022లో కేరళ ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన 'కేరళ ప్రభ అవార్డు' పొందారు

ప్రియురాలి కోసం వచ్చి పట్టుబడిన మావోయిస్టు

బెంగళూరు, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): ప్రియురాలిని కలిసేందుకు బెంగళూరుకు వచ్చిన హరియాణకు చెందిన సీపీఐ(మావోయిస్టు) సభ్యుడు అనిరుద్ రాజన్ (35) పోలీసులకు పట్టుబడ్డారు. ఆయనను శుక్రవారం అరెస్టు చేశామని బెంగళూరు నగర పోలీస్ కమిషనర్ దయానంద్ తెలిపారు. అనిరుద్ రాజన్ నిషేధిత మావోయిస్టు సంస్థల్లో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. చెన్నైకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా మెజస్టిక్ కేఎస్ఆర్టీసీ బస్టాండ్‌లో గుర్తించామని, అతడిని వెంబడించి ఓ లాడ్జిలో అరెస్టు చేశామని తెలిపారు. అతడి నుంచి రెండు బ్యాగులు, పెన్‌డ్రైవ్‌లు, ట్యాబ్‌ను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. నగరంలోని ఉప్పారపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశామని, కోర్టు ముందు హాజరు పరిచి 14 రోజుల పోలీసు కస్టడీకి తీసుకున్నామని వివరించారు. సీసీబీ-ఏటీసీ (యాంటి టెర్రర్ సెల్) బృందాలు అనిరుద్‌ను విచారిస్తున్నాయని ఆయన తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి అగ్నికి ఆహుతి


పావగడ , సెప్టెంబరు 6: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి అగ్నికి ఆహుతయ్యాడు. పావగడ పోలీసులు తెలిపిన వివరాల మేరకు పలవల్లి, వీరంపల్లి మార్గమధ్యంలో రైల్వే బ్రిడ్జికింద అనుమానాస్పద స్థితిలో 43సంవత్సరాల వ్యక్తి అగ్నికి ఆహుతై మృతి చెందారు. వైఎన్ హొసకోటకు చెందిన రవికుమార్(43) అనే వ్యక్తి గురువారం రాత్రి 10గంటల సమయంలో వైఎన్ హొసకోట నుండి అద్దె ఉందని చెప్పి బయలుదేరి వచ్చినట్లు స్థానికులు తెలిపారు. శుక్రవారం ఉదయంకల్లా పడవల్లి రైల్వేబ్రిడ్జి కింద అతను టాటాఏస్‌లో కాలి మృతిచెందిన విషయాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని తుమకూరు అడిషనల్ ఎస్పీ అబ్దుల్ ఖాదర్ పావగడ సీఐ సురేష్, ఎస్సై గురునాథ్, సిబ్బంది తరలివెళ్లి పరిశీలించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.



కాలిపోయిన వాహనం

భక్తిశ్రద్ధలతో గౌరిదేవి వ్రతం





వాయనం తీసుకుంటున్న ఎంపీ సుధామూర్తి తదితరులు, చేళూరులో గౌరిదేవికి పూజలు

- నగరం సహా పలు చోట్ల సందడి
- వినాయక మండపాల ఏర్పాట్లకు కసరత్తు
- గణపతి విగ్రహాల అమ్మకాల జోరు

బెంగళూరు, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గౌరి-గణేశ పండుగలో తొలిరోజు శుక్రవారం మంగళగౌరిదేవి వ్రతాన్ని ప్రజలు ఆచరించారు. యథాశక్తి అమ్మవారిని కొలువుదీర్చి పూజలు చేశారు. నగరంలోని జయనగర్‌లో ఏర్పాటైన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి, నటి తార, మాళవిక, ఎమ్మెల్యే రామమూర్తి పాల్గొన్నారు. ముత్తైదువులకు సంప్రదాయబద్ధంగా వాయనం ఇచ్చి పుచ్చుకున్నారు.

సంబరంగా గౌరిదేవి పూజలు

చేళూరు: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గౌరిదేవికి శుక్రవారం తాలూకా వ్యాప్తంగా పలుచోట్ల విశేషపూజలు నిర్వహించారు. అనంతరం ముత్తైదువులుకు వాయనాలు ఇచ్చి పుచ్చుకున్నారు. సౌభాగ్య ప్రదాయినిగా ఈ వ్రతాన్ని మహిళలు పరిగణిస్తారు. కాగా వినాయక చవితి పండుగకు గణేశ విగ్రహాల అమ్మకాలు జోరుగా సాగాయి. పందిళ్ల ఏర్పాటుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కాగా ఇప్పటికే పోలీసులు ప్రత్యేకంగా శాంతిసభ నిర్వహించి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వరాదని సున్నితంగా హెచ్చరించారు. సమావేశంలో అన్ని వర్గాల కులాల ప్రముఖుల పాల్గొన్నారు.

తాలూకాలో చవితి సందడి

బాగేపల్లి: పట్టణంతోపాటు తాలూకా వ్యాప్తంగా గౌరి-గణేశ పండుగ వాతావరణం నెలకొంది. శుక్రవారం పలుచోట్ల గౌరిదేవికి విశేషపూజలు నిర్వహించారు. కాగా పట్టణంలోని 20 ప్రముఖ కూడళ్లలో విగ్రహాలను కొలువుదీర్చేందుకు మండపాలు సిద్ధం చేస్తున్నారు. పలు రకాల పేర్లతో వినాయకుడు పిలవబడుతున్నాయి. మోదకప్రియ, విఘ్న నివారక, ఏకదంత, కరిముఖ గణపతి, మూషికవాహన, వక్రతుండ ఇలా పలురకాల పేర్లతో ఉన్న గణనాథుడికి అదే విధంగా కుడుములు, ఉండ్రాళ్లు ఇతరత్రా నైవేద్యం సమర్పించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయోధ్యరామ గణపతి, నెమలి గణపతి, శ్రీరామ గణపతి, సుఖాశీన గణపతి, కృష్ణా గణపతి, పార్వత పరమేశ్వర గణపతి, మహారాజ గణపతి, గోవు గణపతి తదితర రకాల ఆకారాలలో వినాయకుడిని ప్రతిష్ఠింపచేస్తున్నారు. పండుగకు అవసరమైన పూలు, పండ్లు, పత్రి ఇలా అన్ని రకాల సామగ్రికి డిమాండ్ నెలకొనగా ధరలు కూడా పెరిగాయి. అయినా ప్రజలు పండుగను ఉత్సాహంగా జరుపుకొనేందుకు సిద్ధమయ్యారు.



బాగేపల్లిలో విభిన్నంగా వినాయకుడు ఇలా...

సందడిగా గౌరి నోము

విజయపుర: గౌరి-గణేశ పండుగలో భాగంగా స్వర్ణ గౌరిదేవి వ్రతాన్ని ప్రజలు శుక్రవారం ఆచరించారు. దేవనహళ్లి తాలూకా విజయపుర పట్టణ పరిధిలో ఎటు చూసినా సందడి నెలకొంది. అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం ముత్తైదువులకు పసుపు కుంకుమ, గాజులు, చేటల వాయనం ఇచ్చి పుచ్చుకున్నారు. తద్వారా సౌభాగ్యంతోపాటు ఇరుగు పొరుగువారి మధ్య సత్సంబంధాలు నెలకొంటాయి. కొన్ని చోట్ల పసుపుతో గౌరిదేవిని కొలువుదీర్చారు. ఇందుకు పురాణ కథలు ఉన్నాయి. షోడశోపచరాలు చేసి 16 పోగుల దారాన్ని కట్టుకోవడం సంప్రదాయంగా వస్తోంది. అమ్మవారికి షడ్రసోపేత రుచికరమైన వంటకాలు నైవేద్యంగా సమర్పించిన అనంతరం భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు.

కోరమంగలలో మట్టిగణపతుల పంపిణీ

బొమ్మనహళ్లి: కోరమంగలలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటైన కార్యక్రమంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. మంత్రి రామలింగారెడ్డి మాట్లాడుతూ కొన్నేళ్లుగా వినాయక చవితిని పురస్కరించుకుని ఏటా మట్టితో సిద్ధం చేసిన వినాయక విగ్రహాలను స్థానికులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కాలుష్య నియంత్రణకు ప్రజలు సహకరించాలన్నారు. పీఓపీ విగ్రహాల వాడకంతో నీటిలో కలవక పర్యావరణానికి ఇబ్బంది కలుగుతాయన్నారు. స్థానిక మాజీ కార్పొరేటర్‌లు ఆడుగూడి మోహన్, మంజునాథ్, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.



గౌరిదేవి నోములో మహిళలు



విగ్రహాలను పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్



వాయనాలతో మహిళలు, యువతులు

కసాప చైతన్య కార్యక్రమాలు

శిడ్లఘట్ట, సెప్టెంబరు 6: కన్నడ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో కసాప నడక పల్లెలవైపు అనే నినాదంతో ప్రత్యేక కార్యక్రమం సాగుతోంది. హైస్కూల్ విద్యార్థులచే గీత గాయనం, విశ్వమానవ కువెంపు శతమానోత్సవ కార్యక్రమం పట్టణంలోని సరస్వతి విద్యాసంస్థ ఆవరణలో జరిగింది. పరిషత్ అధ్యక్షుడు పటేల్ నారాయణస్వామి అధ్యక్షత వహించారు. నాగరాజ్ మాట్లాడుతూ కసాప ఆశయాలను వివరించారు. ప్రభుత్వ ఉర్దూ పాఠశాలకు చెందిన నారాయణస్వామి ప్రధాన ప్రసంగం చేశారు. విద్యార్థులకు పాఠశాల అధ్యక్షుడు శ్రీకాంత్ బహుమతులు ప్రదానం చేశారు. గీతగాయన పోటీల్లో ఎంపికైన వారిని సత్కరించారు. పాఠశాల కార్యదర్శి నాగలక్ష్మి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్‌వి రఘు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం వెంకటరెడ్డి, కసాప పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.



కసాప పదాధికారులు తదితరులు

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

బెంగళూరు, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రాజరాజేశ్వరినగర్ హెచ్‌విహళ్లి మెయిన్‌రోడ్డులోని లలిత క్యాసెల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని అర్థవంతంగా నిర్వహించారు. సంస్థ ఆవరణలో ఏర్పాటైన కార్యక్రమంలో అధ్యక్షుడు కళాశంకర్, కార్యదర్శి సవితా కళాశంకర్‌లు తమకు విద్యాబుద్ధులు నేర్పిన టీచర్లను సన్మానించారు. రిటైర్డు టీచర్ అమృతబాయి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును రూపొందించే ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదన్నారు. రిటైర్డు టీచర్ రత్నమ్మ మాట్లాడుతూ తమను గుర్తించి పూర్వ విద్యార్థులు సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. అజ్ఞానం నుంచి సుజ్ఞానానికి బాటలు వేసే శక్తియే గురువు అన్నారు. తాము ఎంత చదివినా సంస్కారమే ప్రధానమన్నారు. కార్యదర్శి సవితా కళాశంకర్ మాట్లాడుతూ చిన్నారులలో అక్షరాలనుంచి పాఠాల వరకు బోధించే ఉపాధ్యాయుల నిరంతర శ్రమ అనిర్వచనీయమన్నారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



రిటైర్డు టీచర్లకు ఆత్మీయ సన్మానం

సాంకేతికతతో గ్రామీణ విద్యార్థుల్లో స్వావలంబన



శిబిరంలో పాల్గొన్న ప్రముఖులు

బొమ్మనహళ్లి, సెప్టెంబరు 6: ఇటీవలికాలంలో ఇంటర్నెట్ వాడకం పెరిగిందని అన్ని రంగాలలో సాంకేతికత పెరుగుతోందని అలాగే విద్యార్థులు స్వావలంబన సాధించేందుకు సాంకేతికత దోహదపడుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏఐసీటీఈ మినిస్ట్రీ ఆఫ్ స్కూల్ ఇన్నోవేషన్స్ సహకారంతో విద్యార్థులకు నాణ్యమైన టెక్నాలజీ, శిక్షణ బన్నేరుఘట్టరోడ్డులోని ఏఎంసీ కళాశాలలో రెండురోజుల ప్రత్యేక శిబిరం నిర్వహించారు. పలువురు నిపుణులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. శిబిరంలో చుట్టుపక్కల నుంచే కాక రాష్ట్రవ్యాప్తంగా పలు కళాశాలలనుంచి విద్యార్థులు పాల్గొన్నారు. సాంకేతికత ప్రయోజనాలపై పలువురు వక్తలు సమగ్రంగా వివరిస్తూనే టెక్నాలజీని దుర్వినియోగం చేయరాదని హితవు పలికారు. మేధస్సును మంచి పనులకు వినియోగించాలని సూచించారు. ముఖ్య అతిథులుగా రంగనాథ్, పరమహంస, విద్యాసంస్థల కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు మోహన్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొన్న స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

చింతామణి, సెప్టెంబరు 6: కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ పట్టణంలోని కోలారు సర్కిల్‌లోని ఓ హోటల్‌లోకి దూసుకెళ్లి ఇద్దరు మృతి చెందిన ఘటనా స్థలాన్ని చిక్కబళ్లాపుర ఎస్పీ కుశల్‌చౌక్సీ శుక్రవారం ఉదయం పరిశీలించారు. పట్టణ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్‌గా వ్యవహరిస్తున్న రూరల్‌స్టేషన్ సిఐ శివరాజ్ కూడా ఉన్నారు. ప్రమాద వివరాలను ఎస్పీకి వివరించారు. దర్శిని ఫాస్ట్‌ఫుడ్ హోటల్ క్యాషియర్ శివానంద (60) అక్కడికక్కడే మృతి చెందగా వంట మనిషి శాంతకుమార్ (50) తీవ్రంగా గాయపడి కోలారుకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందారు. హోటల్ యజమాని గురుప్రసాద్, పాత్రలు తోమే మనిషి రామక్కలు ప్రమాదంనుంచి బయటపడ్డారు. హోటల్ ముందుభాగంలో కూరగాయలు శుభ్రం చేస్తున్న సతీశ్, సూరి, టిఫిన్ పార్సిల్‌కోసం వచ్చిన శ్రీనివాస్‌లు గాయపడ్డారు. హోటల్‌ముందు ఆపిన ద్విచక్రవాహనం పూర్తిగా నుజ్జునుజ్జయ్యిందని ఎస్పీకి సీఐ శివరాజ్ తెలిపారు. కాగా ప్రమాదానికి కారణమైన టిప్పర్ వాహనం శ్రీనివాసపుర పట్టణానికి చెందిన వ్యక్తిదిగా గుర్తించామని, డ్రైవర్ కూడా శ్రీనివాసపురకు చెందిన రఘుపతిగా ప్రాథమికంగా తెలిసిందని దర్యాప్తు చేస్తున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై నారాయణస్వామి సిబ్బంది ఉన్నారు.



ఘటనా స్థలంలో ఎస్పీ కుశల్‌చౌక్సీ తదితరులు

ఆయుర్వేదంతో చక్కటి ఆరోగ్యం

బెంగళూరు, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రాచీనకాలం నుంచి వచ్చిన సంప్రదాయ వైద్యవిధానం ఆయుర్వేదంతో చక్కటి ఆరోగ్యం సాధ్యమని సాధ్యమని నిర్వాహకురాలు ఆశా దినేష్ అభిప్రాయపడ్డారు. జేపీనగర్‌లో ఆశా దినేష్ కుమార్తె దివ్యా దినేష్‌తో కలిసి వీగన్ ఆయుర్వేద ప్రత్యేక చికిత్సా కేంద్రాన్ని ఆరంభించారు. ఇదే సందర్భంగా ఆశా దినేష్ మీడియాతో మాట్లాడుతూ దూరదృష్టితో కేంద్రాన్ని ఆరంభించామన్నారు. మన సంప్రదాయంలో ఆయుర్వేదానికి ఎంతో చరిత్ర ఉందని అదే తరహాలోనే వేద ఎర్త్‌లాంజ్ పేరిట కేంద్రం తెరిచామన్నారు. కేవలం మహిళలకు మాత్రమే ప్రాచీన చికిత్సా విధానాలతో సేవలు ఉంటాయన్నారు. వందశాతం శాకాహార, మూలికల వంటి విధానాలతో సేవలు అందిస్తామన్నారు.



ఆయుర్వేద వైద్యసేవలపై వివరిస్తున్న ఆశా, దివ్యా దినేష్

కబేళాలకు తరలిస్తున్న పశువుల పట్టివేత

గోరంట్ల, సెప్టెంబరు 6: కబేళాలకు తరలిస్తున్న పశువులను పోలీసులు పట్టుకున్నారు. సీఐ శేఖర్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని కదిరి రహదారిలో కొండాపురం క్రాస్‌రోడ్డు వద్ద కంటైనర్‌లో తరలిస్తున్న 46 పశువులను శుక్రవారం పట్టుకున్నారు. మడకశిర మండలం గుడిబండ సంతనుంచి కేఏ55 ఏ0224 నెంబరు గల వాహనంలో తమిళనాడుకు పశువులను తరలిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు కొండాపురం క్రాస్‌లో వాహనాన్ని పట్టుకుని 29 ఎనుములు, నాలుగు ఎద్దులు, మిలిగినవి ఆవు, ఎనుము దూడలను పట్టుకున్నారు. లారీ యజమాని గుడిబండకు చెందిన ఈడిగ మంజునాథ్, కేరళకు చెందిన లారీ డ్రైవర్ యాసిఫ్‌ను అరెస్టు చేశారు. కంటైనర్‌ను స్వాధీనం చేసుకుని, అందులోని 46 పశువులను కర్ణాటకలోని తుముకూరు గోశాలకు తరలించారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.





కంటైనర్‌ను పరిశీలిస్తున్న పోలీసులు, కుక్కేసిన పశువులు

లారీ ఢీకొని వృద్ధుడి మృతి

పెనుకొండ రూరల్, సెప్టెంబరు 6: పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయల సర్కిల్లో 44వ జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని శివరాంరెడ్డి(60)అనే వృద్ధుడు మృత్యువాత పడ్డారు. కియ హెడ్ కానిస్టేబుల్ రమేష్ తెలిపిన వివరాల మేరకు పావగడకు చెందిన శివరాంరెడ్డి సోమందేపల్లి మండలం పందిపర్తిలో తన కుమారుడిని చూసేందుకు వెళ్తూ పెనుకొండ వైజంక్షన్‌లో వేచి యున్నారు. ఈక్రమంలో బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్లే లారీ(టీఎస్52పీ 8474) అతివేగంగా వచ్చి శివరాంరెడ్డిని ఢీకొంది. ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సినిమా షూటింగ్ వేళ లైట్‌మేన్ మృతి

- దర్శకుడు యోగరాజ్‌భట్‌పై కేసు



మోహన్‌కుమార్ (ఫైల్)

బెంగళూరు, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): 'మనద కడలు' సినిమా షూటింగ్ వేళ 30 అడుగులపైనుంచి కిందపడిన లైట్‌మెన్ మోహన్‌కుమార్ మృతి చెందిన మేరకు దర్శకుడు యోగ రాజ్‌భట్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 15 రోజులుగా బెంగళూరు ఉత్తర తాలూకా అడకమారనహళ్లి ప్రాంతంలో సినిమా షూటింగ్ జరుగుతోంది. మంగళవారం సాయంత్రం లైట్‌మెన్ మోహన్ కుమార్ (30) అల్యూమినియం రోస్ట్రమ్‌పై ఎక్కి లైట్‌లు తీస్తుండగా ప్రమాద వశాత్తు పడ్డాడు. తలకు తీవ్రమైన గాయం కావడంతో గురగుంటపాళ్యలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్సలు పొందుతూ మోహన్ కుమార్ మృతి చెందారు. ఈమేరకు దర్శకుడు యోగ రాజ్‌భట్, నిర్మాత ఇకె కృష్ణప్ప, మేనేజర్ సురేశ్, అసిస్టెంట్ మేనేజర్ మనోహర్‌లపై మాదనాయకనహళ్లి పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. సినిమా షూటింగ్‌ల వేళ ఇటీవల పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. లవ్ యూ రచ్చు సినిమా షూటింగ్ వేళ కరెంటుషాక్‌తో ఫైటర్ వివేక్ మృతి చెందారు. మాస్తిగుడి సినిమా షూటింగ్ వేళ ఫైటర్లు ఉదయ్, అనిల్‌లు తిప్పగొండనహళ్లి చెరువులో పడి మృతి చెందిన విషయం తెలిసిందే.

ఫర్నీచర్ రంగంలో స్టీల్‌కేస్

బెంగళూరు, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): నగరంలో విలాసవంతమైన ఆఫీసులు, నివాసాలకు అనుగుణంగా ఫర్నీచర్స్‌తో పాటు ఇతరత్రా వస్తువులను సమకూర్చే స్టీల్‌కేస్ సంస్థ జావర్ గ్రూప్ భాగస్వామ్యంతో ప్రత్యేక కేంద్రాన్ని తెరిచినట్లు కంపెనీ ఎండీ తీర్థంకర బసు అభిప్రాయపడ్డారు. ఇందిరానగర్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్టీల్‌కేస్ నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉత్తమంగా పనిచేసే వాతావరణం కల్పిస్తుందన్నారు. ప్రస్తుతం నాలుగు వర్క్‌లైఫ్ సెంటర్‌లను కలిగి ఉన్నామన్నారు. వర్క్‌ప్లేస్ సొల్యూషన్స్ ద్వారా కొత్త ఆలోచనలు కలిగించేలా రూపకల్పన చేశామన్నారు. జావర్ గ్రూప్ ఏరియా ఇన్వెస్ట్‌మెంట్ విభాగం డైరెక్టర్ రితూ జావర్, విఘ్నేశ్ రఘునాథన్ మాట్లాడుతూ స్టీల్‌కేస్‌తో మా భాగస్వామ్యం దశాబ్దాలుగా సాగుతోందన్నారు. ప్రపంచస్థాయి ఉత్పత్తులు మా ఆశయమన్నారు.

విజయవాడకు మున్సిపల్ యంత్రాంగం

హిందూపురం, సెప్టెంబరు 6 : విజయవాడ వరద బాధితుల సహాయచర్యలో పాల్గొనడానికి పురం మున్సిపల్ యంత్రాంగం తరలివెళ్లారు. మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వంద మందికిపైగా మున్సిపల్ కార్మికులు ఐదు రోజులుగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. పారిశుద్ధ్య పనులతోపాటు కాలువలు శుభ్రం చేస్తున్నారు. పలుశాఖల అధికారులు కూడా విజయవాడకు తరలి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు.



తుంగభద్ర నీటి మట్టం : 1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1631.92	1,624.16
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	39,945	559
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	15,235	8,737
సామర్థ్యం (టీఎంసీలు)	101.46	73.78

నూతన బస్సుల ప్రారంభం



బస్సులను ప్రారంభిస్తున్న సిటీ ఎమ్మెల్యే

బళ్లారి రూరల్, సెప్టెంబరు 6:బళ్లారి నూతన బస్టాప్ సమీపంలో కల్యాణ కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థకు చెందిన నాలుగు కొత్త బస్సులను శుక్రవారం సిటీ ఎమ్మెల్యేభరత్‌రెడ్డి జెండాఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాకు కొత్త బస్సులు కావాలని గత కొద్ది రోజులక్రితం జిల్లా ఇన్‌చార్జి మంత్రితోపాటు సిటీ ఎమ్మెల్యే అధికారులకు వినతిపత్రం సమర్పించామన్నారు. ఆ మేరకు అధికారులు కొత్త బస్సులను కేటాయించార న్నారు. ఈ కార్యక్రమంలో కేఎస్‌ఆర్‌టీసీ అధికారులు పలు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరవే ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత



వినతిపత్రం సమర్పిస్తున్న కరవే అధికారులు

బళ్లారి రూరల్, సెప్టెంబరు 6: తాలూకాలోని కొత్త మోకా గ్రామం అండర్ బ్రిడ్జి సమీపంలో వర్షపు నీరుఅధి కంగా ఉండడంతో గోటూరు, కేకే హళ్ళి, వణినూర్, కర్చ చేడ్, బసరకోడ్ గ్రామాల ద్విచక్రవాహనదారులు ప్రమా దాలకు గురవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కర్ణాటక రక్షణ వేదిక గ్రామీణ అధ్యక్షుడు పంప నగౌడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో గోటూరు రామకృష్ణ, మంజునాథ ఆచారి, బసయ్యస్వామి, బసరకోడు అంజనే యులు, గంగాధర్, చంద్రప్ప, పలు కర్ణాటక రక్షణ వేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దోమల ఉత్పత్తి కేంద్రాలను నిర్మూలించండి



నీటి డ్రమ్ములను పరిశీలిస్తున్న డీహెచ్‌ఓ రమేశ్‌బాబు

బళ్లారి సిటీ, సెప్టెంబరు 6: ప్రజలు తమ ఇళ్ల చుట్టూ ఉన్ననీటి నిల్వలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల ఉత్పత్తిని నివారించుకోవాలని జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారి రమేశ్‌బాబు అన్నారు. డెంగ్యూ, ఏడీస్ లార్వా నిర్మూలనలో భాగంగా శుక్రవారం గుగ్గరహట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని బండిమోట్ ప్రాంతంలో ఆయన ఇంటింటిని సంద ర్శించారు. నీటి నిల్వ డ్రమ్ము, బారెల్, సిమెంట్ ట్యాంక్ తదితర వాటిలో కనిపించే తోకపురుగును నిర్లక్ష్యం చేయ కూడదని, ,అది డెంగ్యూ వ్యాధిని వ్యాపింపచేసే ఏడీస్ దోమగా మారుతుందన్నారు. వారానికోసారి ప్రజలు తమ ఇళ్లలోని నీటిని ఉపయోగించే అన్ని పనిముట్లను కడిగి, ఎండబెట్టి మూతలను సరిగ్గా మూసివేయడం ద్వారా వ్యాధిని నియంత్రించాలని అన్నారు. తదుపరి జిల్లా కమ్యూనికబుల్ డీసీజ్ కంట్రోల్ అధికారి అబ్దుల్లా మాట్లాడుతూ ఇటీవలప్రభుత్వం డెంగ్యూజ్వరాన్ని అంటువ్యాధుల చట్టం కిందకు తీసుకొచ్చిందని, ప్రజలకు జ్వరం, కళ్లుఎర్రబటం, గొంతునొప్పి, కీళ్లనొప్పులు, కండ రాల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీ పంలోని ఆసుపత్రికి వెళ్ళి మందులు వాడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కీటక శాస్త్రవేత్త నందకాడి, వైద్యా ధికారులు గుప్తా షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

మహా గణపతిం మనసాస్మరామి

సర్వాంగ సుందరంగా ముస్తాబైన వినాయక మండపాలు



పూలు విక్రయిస్తున్న సుంకమ్మ

వినాయకచవితి సందర్భంగా నగరంలో ఎటు చూసినా కోలాహలం నెలకొంది. వినాయక విగ్రహాల అమ్మకాలు, పూల విక్రయాలు జోరందుకున్నాయి. వివిధ ఆకృతుల్లో మూషికవాహనుడిని తమ ఇళ్లకు తీసుకువెళ్లడానికి జనం బారులుతీరారు. గణపతి పూజ కోసం శుక్రవారం మార్కెట్‌లో విగ్రహాలు, పూలు, పండ్లు కొనుగోలు జోరుగా చేస్తున్నారు. నగరంలో సుమారు 400 చోట్ల వినాయకుడిని ప్రతిష్ఠించడానికి మండపాలను ముస్తాబు చేశారు. - బళ్లారి సిటీ



భక్తుల ఇళ్లల్లో పూజలందు కోవడానికి సిద్ధంగా ఉన్న గణనాథులు



విగ్రహాలు, పూలను కొనుగోలు చేస్తున్న వినియోగదారులు



పరిశోధనలే అభివృద్ధికి మూలం

- విద్యార్థులకు మంత్రి సుధాకర్ ఉద్బోధ
- ఘనంగా విజయనగర శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ 12వ స్నాతకోత్సవం

బళ్లారి సిటీ, సెప్టెంబరు 6:విద్యార్థులు నాణ్యమైన విద్యతో మరిన్ని పరిశో ధనలు చేస్తూ ప్రపంచ అభివృద్ధికి దోహదపడాలని మంత్రి సుధాకర్ కోరారు. విజయనగర శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీలో శుక్రవారం జరిగిన స్నాత కోత్సవానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. 2010లో స్థాపించబడిన విజయనగర శ్రీకృష్ణదేవరాయ విద్యాలయం దాని పరిధిలోని 76 అండర్ గ్రాడ్యుయేట్ , పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలను ఏకీకృతం చేసిందన్నారు. ఇక్కడ 60వేల మందికి పైగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నార న్నారు. చామరాజనగర్, కొడగు మాండ్యా యూనివర్శిటీలు కూడా ఇటీవలే ఏర్పాటయ్యాయన్నారు. బళ్లారి ప్రాంతం పరిశ్రమలకు ప్రసిద్ధి చెందిందని,



కార్యక్రమంలోమాట్లాడుతున్న మంత్రి సుధాకర్



గౌరవ డాక్టరేట్‌లు అందుకుంటున్న సామాజిక సేవకులు

అఖండ బళ్లారి జిల్లా శ్రీకృష్ణదేవరాయల పాలనలో ప్రపంచంలోనే తన ఔన్నత్యాన్ని చాటుకుందన్నారు.. రాబోయే మహత్తర భారత నిర్మాణం కోసం ఇక్కడి ఖనిజాలను వినియోగించుకుని పిల్లలకు నాణ్యమైన విద్యను అందిం చాలన్నారు. ముఖ్యంగా బళ్లారిలో మైనింగ్, స్టీల్ ఫ్యాక్టరీలు ఉన్నాయని, నిపు ణుల సలహాలు తీసుకుని యూనివర్శిటీలో దానికి సంబంధించిన పరిశోధన కేంద్రం ప్రారంభించేందుకు చాన్సలర్ చర్యలు తీసుకోవాలన్నారు. అందుబా టులో ఉన్న వనరులను ఉపయోగించి విద్యాలయాన్ని అభివృద్ధి చేయాల న్నారు. విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు.

ముగ్గురికి గౌరవ డాక్టరేట్‌లు

రంగస్థలం, కళలు, సామాజిక సేవల్లో విజయాలు సాధించిన ఉమాశ్రీ, పరి శ్రమ, సామాజిక సేవకు గుర్తింపుగా ఎస్‌కే.మోదీ తరపున శ్రీమతి మంజు ఎస్ కే.మోది చంద్రమౌళీశ్వర శివాచార్య స్వామీజీ తరుపున సుదార్శాత స్వామీజీ లను గౌరవ డాక్టరేట్లతో సత్కరించారు. ఈసందర్భంగా చాన్సలర్ మునిరాజ్, వైస్,చాన్సలర్ రుద్రేశ్ తదితరులు పాల్గొన్నారు.

17న కల్యాణ కర్ణాటక ఉత్సవాలకు ఏర్పాట్లు

- డిప్యూటీ కలెక్టర్ మహ్మద్ జుబేరా

బళ్లారి సిటీ, సెప్టెంబరు 6: దేశం అంతటికీ ఆగస్టు 15వతేదీన స్వాతంత్ర్యం లభిస్తే సెప్టెంబర్ 17న కల్యాణ కర్ణాటక ప్రాంతం విముక్తి పొందిందని, అందుకుగుర్తుగా జిల్లాకేంద్రంలో కల్యాణ కర్ణాటక ఉత్సవాలను నిర్వహించాలని డిప్యూటీ కలెక్టర్ మహ్మద్ జుబేరా(ఏడీసీ) అధికారులకు సూచించారు. జిల్లాకలెక్టర్ కార్యాలయ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉత్స వాల ముందస్తు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. సెప్టెం బర్ 17న హైదరాబాద్ నిజాం నుంచి హైదరాబాద్ కర్ణాటక ప్రాంతాలు విముక్తి పొందాయని, అందుకు గుర్తుగా కల్యాణ కర్ణాటక ఉత్సవ్‌ను జరుపు కుంటారన్నారు. ఈ నెల 17న ఉదయం నగరంలోని డాక్టర్ రాజ్‌కుమార్ రోడ్డు లోని ప్రభుత్వ ప్రీ గ్రాడ్యుయేషన్ కళాశాల మైదానంలో జెండా అవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో 371 జే పై వ్యాసరచన నిర్వహించాలని ప్రభుత్వ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్‌ను ఆదేశిం చారు. ఆ కల్యాణ కర్ణాటక ఉత్సవ్ కార్యక్రమం జరిగే మైదానంలో అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని, జెండా ఎగురవేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ అధికారులను ఆదేశించారు. కల్యాణ కర్ణాటక విమోచన దినోత్సవం రోజున నైపుణ్యం కలిగిన రిసోర్స్ పర్సన్‌చే ప్రత్యేక ఉపన్యాసం నిర్వహించాలన్నారు. అన్ని తాలూకా స్థాయిల్లో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆయా



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఏడీసీ మహ్మద్ జుబేరా

తాలూకా స్థాయిలో తహసీల్దారు చర్యలు తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ ప్రమోద్, బళ్లారి నగర్ డీఎస్పీ నందారెడ్డి, కన్నడ సాంస్కృతిక శాఖ సహాయ సంచాలకులు బి.నాగరాజు, జిల్లా స్థాయిలోని వివిధ సంఘాల ఆఫీస్ బేరర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిరుగుప్పలో భారీ వర్షాలు



పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపు నీరు

సిరుగుప్ప, సెప్టెంబరు 6: సిరుగుప్ప తాలూకా వ్యాప్తంగా భారీ వర్షాలు కురవడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. లోతట్టు ప్రాంతాలు జల మయ మయ్యాయి. పాఠశాలలో, పోలీసు స్టేషన్ ఆవరణలో వర్షపునీరు నిలిచి పోయింది. సిరుగప్ప తాలూకాలో వారం రోజులనుంచి వర్షాలు కురువడంతో రోడ్లు బురద మయంగా మారాయి. కూలీ పనులకు వెళ్లే కార్మికులకు పనిలేక ఇంట్లో ఉండే పరిస్థితి ఏర్పడింది. పోలీస్ స్టేషన్ ఆవరణంలో మూడు అడు గల మేర నీరు నిలవడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది.

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

సిరుగుప్ప ఎమ్మెల్యే బీఎం నాగరాజు



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సిరుగుప్ప, సెప్టెంబరు 6: దేశ భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని సిరుగప్ప ఎమ్మెల్యే బి.ఎం,నాగరాజు అన్నారు. సిరుగుప్ప పట్టణం ఏవీ ఎస్ కల్యాణ మండపంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది . ఈకా ర్యక్రమాన్ని ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ప్రామాణి కంగా సేవలు చేసేవారు ఉపాధ్యాయులేనన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థులకు చక్కగా చదువు నేర్పించాలని ఆయన సూచించారు. తదుపరి రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈకార్యక్రమంలో విద్యాశాఖ అధికారి గురప్ప, ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్, ఉపాధ్యానీయులు కాంగ్రెస్‌పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్

బళ్లారి రూరల్, సెప్టెంబరు 6: కౌల్‌బజార్‌పోలీస్‌స్టేషన్ సమీపంలోని నల్ల చెరువు ప్రాంతంలో ఇద్దరు ఒరిస్సాకు చెందిన వ్యక్తులను అదుపులోకి తీసుకు న్నట్లు కౌల్‌బజార్ పోలీసులు తెలిపారు. రాత్రి సమయంలో గస్తీ నిర్వహిస్తుం డగా కౌల్‌బ జార్ సీఐ. సుభాస్‌చంద్ర అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అదుపులో తీసుకున్నారన్నారు. విచారణలో వారు ఒరిస్సాకు చెందిన జికీరియా మాజీ, జోహన్ రైట్‌లుగా తేలిందన్నారు. వారు గత కొద్దిరోజులుగా గంజాయి విక్రయిస్తున్నట్లు తేలిందని, దీంతో వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు కౌల్‌బజార్ పోలీసులు తెలిపారు. ఈకార్యక్రమంలో సిటీ డీఎస్పీ చంద్రకాంత్ నందిరెడ్డి, పోలీస్ సిబ్బంది నాగరాజు, సోమప్ప, సర్దార్ ముజహీద్‌అలీ, మంజు నాథ్, కృష్ణారెడ్డి, పలు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

హోసూరు జోన్

గ్రూప్ పరీక్షలకు ఉచిత శిక్షణ



పరీక్షకు తయారవుతున్న విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న కలెక్టర్

హోసూరు(కృష్ణగిరి), సెప్టెంబరు 6 : ప్రస్తుతం టిఎన్‌పీఎస్‌సీ గ్రూప్ పరీక్షల కోసం ఉచిత కోచింగ్ తరగతులు జరుగుతున్నాయి. శిక్షణల్లో పాల్గొన్న 50 మందికి పైగా విద్యార్థు లకు కృష్ణగిరి జిల్లా ఉపాధి, వృత్తి విద్యా మార్గదర్శి కేంద్రం ఉచిత కోర్సు నోట్స్ అందించింది. గ్రూప్ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులందరూ ఎలాంటి టెన్షన్ లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షను ఎదుర్కోవాలని, ఎంపిక రోజు పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డును ఆలస్యం చేయకుండా పరీక్షా కేంద్రానికి సమర్పించాలని అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని కలెక్టర్ కె.ఎం. సరయు తెలిపారు. ఈ కార్యక్రమంల్లో జిల్లా ఉపాధి అధికారి ఎం.గౌరీశంకర్, జూనియర్ ఉపాధి అధికారులు కే.మోనిషా, సుందరం , డిప్యూటీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు

హోసూరు సెప్టెంబరు 6: హోసూరులో బీజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభ మైంది, పశ్చిమ జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ అధ్యక్షతన సభ్యత్వాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మంల్లో జిల్లా ఇన్‌చార్జి మలర్కొడి అధ్యక్షత వహించారు. జిల్లాకు చెందిన సీనియర్ అధికారి తొలి సభ్యత్వ కార్డును అందజేశారు, శ్రీనివాసన్, సుధా నాగరాజ్, శకుంతల, మంజుళ, శివలత సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ మాట్లాడుతూ పశ్చిమ జిల్లాలో 3 లక్షల మంది సభ్యులను చేర్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

గుమ్మడికాయలు కొనేవారేరీ?

హోసూరు, సెప్టెంబరు 6: హోసూరు ప్రాంతంలో గుమ్మడికాయలు కొనుగోలు చేయడానికి వ్యాపారులు రాకపోవడంతో రైతులు ఇబ్బందిపడుతున్నారు. ముత్తాళి పంచాయతీ పరిధిలోని బూదినత్తం గ్రామంలో విస్తారంగా గుమ్మడికాయలు పండిం చారు. ఎకరాకు లక్షకు పైగా ఖర్చు చేసినా కొనుగోలుకు ఎవరూ రాకపోవడంతో వ్యాపారుల కోసం ఎదురుచూసే దుస్థితి నెలకొంది, కిలో రూ.5 నుంచి రూ.6 వంతున కొనుగోలు చేస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ముఖ్యంగా కృష్ణగిరి జిల్లాలో క్యారెట్లు, బీట్‌రూట్, బీన్స్, ముల్లంగి, నూకోల్, కొత్తిమీర, పుదీనా వంటి కాయ గూరలు రకరాలుగా సాగు చేస్తున్నారు. ఆ విధంగా మంచి లాభం వస్తుందన్న ఆశతో హోసూరు, బాగలూరు , బేరికై, రాయకోట, శూలగిరి, తళి అంచెట్టి , తదితర ప్రాంతా లల్లో వందల ఎకరాల్లో గుమ్మడిసాగుచేశారు. అయితే కొనుగోలు చేసేందుకు వ్యాపా రులే లేక పోవడంతో రైతులు నానా తిప్పలు పడుతున్నారు.



హోసూరు పరిసర ప్రాంతాల్లో గుమ్మడి సాగు చేసిన రైతు

పాఠశాలకు టైటాన్ సంస్థ చేయూత

హోసూరు సెప్టెంబరు 6: ముగళూరు పంచాయతీలోని మాధ్యమిక పాఠశాల భవన నిర్మాణానికి టైటాన్ ఇంజనీరింగ్ అండ్ ఆటోమేషన్ లిమిటెడ్ (టీఈఏఎల్) వారు ముందుకువచ్చారు. ఇక్కడ 110 మంది పేద విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలలో 8 వ తరగతి వరకు విద్యార్థులు ఉండగా, మూడు తరగతి గదులు మాత్రమే ఉన్నాయి. తరగతి గదుల కొరత కారణంగా పాఠశాల ప్రదానోపాధ్యా యుడు రామలింగ ఆచారి, పంచాయతీ అధ్యక్షుడు మహేశ్‌లు, కంపెనీని పాఠశాల తరగతి గది భవనాలను నిర్మించాలని కోరగా, కంపెనీ బిజినెస్ హెడ్ అంజన్ ఘోసల్, సీనియర్ జనరల్ మేనేజర్ షణ్ముగం శంకుస్థాపన చేశారు,

ఎలా జీవించాలో రంగస్థలం నేర్పుతుంది

- మొక్కకు నీరుపోసి కప్పగల్లు నాటకోత్సవాలను ప్రారంభించిన జోగతి మంజమ్మ

బళ్లారి సిటీ, సెప్టెంబరు 6: జీవితాన్ని ఎలా నిర్మిం చుకోవాలో రంగస్థలం నేర్పుతుందని జోగతి మంజమ్మ అన్నారు. కప్పగల్లు నాటకోత్సవాన్ని గురువారం రాత్రి ఆమె మొక్కకు నీరు పోసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇతరులతో ఎలా ప్రవర్తించాలి? సమా




నాటకోత్సవాన్ని ప్రారంభిస్తున్న జోగతి మంజమ్మ

జంలో ఎలా జీవించాలి? సమయానికి ప్రాదాన్యత ఎలా ఇవ్వాలి? అందమైన జీవితాన్ని ఎలా నిర్మించుకోవాలో రంగస్థలం నేర్పుతుందన్నారు. బళ్లారి సమీపంలోని కప్పగ ల్లులో సెప్టెంబర్ 5నుంచి నాలుగు రోజుల పాటు నిర్వ హించే కప్పగల్లు నాటకోత్సవాలను అందరూ సద్విని యోగం చేసుకోవాలన్నారు. తదుపరి కప్పగల్లు బయలాట, దొడ్డాటలో పేరుగాంచిన పద్మమ్మ మాట్లాడుతూ హంపీ యూనివర్శిటీ నుంచి నాడోజను అందుకోవడం గర్వకార ణమన్నారు. బళ్లారి సిరిగేరిలోని ధాత్రి ఇనిస్టిట్యూట్‌కు చెందిన కళాకారుల నాటకం నేర్చుకోవాలన్న ఉత్సాహాన్ని ఆమె అభినందించారు. మహాదేవ హోసూర్ రచించి దర్శ కత్వం వహించిన 'గడికె జ్యాకీ తంగి' (కండ జాగ్రత్త చెల్లి)నాటకాన్ని పంచాక్షరి గవాయిల నాట్య సంఘం ప్రద ర్శించింది.

రాయచూరులో వినాయకచవితి కోలాహలం



రాయచూరు, సెప్టెంబరు 6 : వినాయకచవితి ఉత్సవాలు ప్రారంభమౌతున్న నేపథ్యంలో వినాయక విగ్రహాలకు విపరీత గిరాకీ ఏర్పడింది. నగరంలో పలుచోట్ల విగ్రహాల అమ్మకం జోరందుకొంది. భక్తుల అవస రాలకనుగుణంగా రకరకాల విగ్రహాలను విక్రయదారులు తయారుచేశారు. నిర్వాహ కులు మండపాలను అందంగా ముస్తాబుచేయ డంలో నిమగ్నులయ్యారు.



పూజలకోసం మేం సిద్ధం!